# గడువులోగా అనుమతులివ్వాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 11 : జిల్లాలో పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పరిశ్రమలకు టీజీ ఐపాస్ కింద వివిధ శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన అనుమతులను సమీక్షించారు. వివిధ శాఖల ద్వారా చేయాల్సిన పనులు, మంజూరు వేగవంతంగా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. టీఫ్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు 4, షెడ్యూల్డ్ ట్రైబ్‌కు 2 యూనిట్లకు సంబంధించిన పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జీఎం పి.ప్రతాప్‌రెడ్డి, డీపీవో పార్థసారథి, భూగర్భజల వనరుల శాఖ డీడీ రమాదేవి, ఎల్‌డీఎం భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**14న అంబేద్కర్ జయంతి ఉత్సవ సభ..**

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 14న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలాలంకరణతోపాటు జయంతి ఉత్సవ సభ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్‌పర్సన్, రాజకీయ నాయకులు, మేధావులు, అధికారులు, అనధికారులు, వివిధ సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

**ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం..**

నిరుద్యోగ షెడ్యూల్డ్ కులాల యువతీ యువకులకు ఉచిత డ్రైవింగ్ లైట్ మోటార్ వెహికిల్(ఎల్ఎంవీ), హెవీ మోటార్ వెహికిల్ (హెచ్ఎంవీ)లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. 38రోజుల పాటు ఉచిత భోజన వసతితోపాటు అందించే ఈ శిక్షణకు అర్హులైన నిరుద్యోగులు కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం (ఎస్సీ కార్పోరేషన్) రూం.105లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 9849905996 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

**పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ..**

పాలమూరు, ఏప్రిల్ 11 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం మణికొండ పీహెచ్‌సీని కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# మహిళా సంఘాల బలోపేతానికి కృషి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 11 : మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆర్పీల సమావేశానికి హాజరై మాట్లాడారు. శిల్పారామాన్ని అభివృద్ధి చేస్తున్నామని, చేతివృత్తులకు సంబంధించిన ఏవైనా వస్తువులను అక్కడ విక్రయించుకోవచ్చని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు దుకాణాలు కావాలంటే కమిషనర్‌ను సంప్రదించాలన్నారు. అనంతరం ఆర్పీలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ సెంటర్‌కు మున్సిపల్ కార్యాలయంలో ఉన్న మెప్మా భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, ఏప్రిల్ 11 : ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నియోజకవర్గంలో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపడతామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై తన నివాసంలో మక్తల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి రూ.175 కోట్ల వ్యయంతో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందని, పారదర్శకంగా అందాలన్నారు.

# ఊపిరితిత్తుల్లో ఇరుక్కున్న టాబ్లెట్

- శస్త్రచికిత్స చేసిన సాన్వీ దవాఖాన వైద్యులు

శస్త్రచికిత్స ఆనంతరం బాధితురాలితో సాన్వీ దవాఖాన వైద్యులు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 : మహిళకు ప్రమాదవశాత్తు ఊపిరితిత్తులో టాబ్లెట్ ఇరుక్కోవడంతో శస్త్రచికిత్స నిర్వహించి తొలగించినట్లు సాన్వీ మల్టీ స్పెషాలిటీ దవాఖాన ఎండీ డాక్టర్ వాసు చైతన్య తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లో సాన్వీ దవాఖానలో శస్త్రచికిత్స గురించి వివరాలు వెల్లడించారు. వనపర్తి జిల్లా రేవల్లి మండలం చెన్నారానికి చెందిన రేణుక(36) జ్వరం, దగ్గు, ఆయాసంతో వైద్యం కోసం వేరే దవాఖానల్లో చూపించుకోగా, ఊపిరితిత్తులు పాడయ్యాయి, లంగ్స్‌లో నీళ్లు ఉన్నాయని భయభ్రాంతులకు గురిచేసినట్లు బాధితురాలు చెప్పిందన్నారు. ఆయాసం ఎంతకీ తగ్గకపోవడంతో సాన్వీ మల్టీ స్పెషాల్టీ దవాఖానకు రాగా, పరిశీలించి సిటీ స్కాన్ తీయగా, ఊపిరితిత్తుల్లో టాబ్లెట్ ఉందని గుర్తించినట్లు వెల్లడించారు. జ్వరం వచ్చినప్పుడు టాబ్లెట్ వేసుకోగా, కడుపులోకి వెళ్లకుండా ఊపిరితిత్తుల్లోకి వెళ్లినట్లు గుర్తించారు.

ఆమెకు బ్రాంకోస్కోపీ ద్వారా టాబ్లెట్‌ను తొలగించారు. ఈ సందర్భంగా బాధితురాలు రేణుక కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో దవాఖానలకు తిరిగినా సరైన వైద్యం అందలేదని, సాన్వీ దవాఖాన వైద్యులు మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడినట్లు తెలిపారన్నారు. శస్త్రచికిత్స చేసిన వారిలో పల్మనాలజిస్టు శరత్, అబ్దుల్ నసీర్, సౌమ్య ఉన్నారు.

## వంటగ్యాస్ ధరలను తగ్గించాలి

ఊట్కూర్, ఏప్రిల్ 11 : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలని పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సావిత్రమ్మ, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షు డు సిద్దు డిమాండ్ చేశారు. శుక్రవారం బిజ్వారంలో ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు.

## నేడు మద్యం దుకాణాలు బంద్

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 11 : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని మద్యం దుకాణాలను మూసి వేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎక్సైజ్ అధికారులను శుక్రవారం ఆదేశించారు. ఉదయం 6నుంచి సాయంత్రం 6వరకు మూసి ఉంచాలని పేర్కొన్నారు.

## ఉపాధి పనులకు వెళ్తూ మహిళ మృతి

మహ్మదాబాద్, ఏప్రిల్ 11 : ఉపాధి పనులకు వెళ్తూ మహిళ మృతిచెందిన ఘటన మండలకేంద్రంలో చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు మహ్మదాబాద్ గ్రామానికి చెందిన మాల జయమ్మ(55) మూడు వారాలుగా ఉపాధి పనులకు వెళ్తుండేది. రోజువారి మాదిరిగానే శుక్రవారం కూడా ఉపాధి పనులకు వెళ్లడానికి ట్రాక్టర్ కోసం వేచి చూసింది. పనులకు తీసుకెళ్లే ట్రాక్టర్ రాగానే ఆమె పైకి లేచి ట్రాక్టర్‌ను పట్టుకుని ఎక్కడానికి వెళ్లగా ఒక్కసారిగా సొమ్మసిల్లిపోయి కుప్పకూలిపోయింది. వెంటనే స్థానిక దవాఖానకు తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మూడువారాలుగా ఉపాధి పనులకు వెళ్లడంతో వడదెబ్బ వల్ల మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. మృతురాలికి భర్త జయప్రకాశ్ ఇద్దరు కూతుళ్లు , కుమారుడు ఉన్నాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **ALI BAHYAL** S/o **MOHAMMAD ABDUL KHADAR,** R/o H.No.12-134/1D, Vidyanagar, Kalwakurthy, Nagar kurnool Dist., have changed my name **ALI MIYA** S/o **MOHAMMAD ABDUL KHADAR,** date of birth 12-04-1960 vide affidavit date 07-04-2025 before Shankaraiah Advocate and Notary, Kalwakurhty.

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిరబోయి, ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ అర్బన్ : మహాత్మాబాపూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణపేట టౌన్ : మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

జడ్చర్లలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

# సంఘ సంస్కర్త జ్యోతిబాపూలే

- అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి
- అధికారులు, ప్రజాప్రతినిధుల వెల్లడి
- ఘనంగా జయంతి వేడుకలు

మక్తల్‌లో మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 11 : వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక విప్లవకారుడు, సబ్బండ కులాల అభ్యున్నతికి జీవితాన్ని దారపోసిన మహాత్మా జ్యోతిబా పూలేకు కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, టీజీవో, బీసీటీఏ, పీఆర్‌టీయూ తెలంగాణ, జీటీఏ, ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక, సీపీఐ, మున్సిపల్ కార్మికులు, కుల సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పూలే విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఆశయ సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పద్మావతి కాలనీలోని గ్రీన్‌బెల్ట్‌లో పూలే విగ్రహానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిరబోయి, అధికారులు, సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాలమూరు యూనివర్సిటీలో వైస్ ఛాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్ జ్యోతిబా పూలే సేవలను కొనియాడారు.

**జ్యోతిబాపూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి**

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 11 : ప్రతిఒక్కరూ మహాత్మా జ్యోతిబా పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పట్టణ అధ్యక్షుడు శివరాజు, నాయకులు నవకాంత్, గరిధర్‌రెడ్డి, సత్యం, బాలు, వర్ధభాస్కర్, సుధకర్, వెంకట్రాములు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీసీ సమాజ్ కార్యాలయంలో..**

జిల్లా కేంద్రంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌సాగర్, కో కన్వీనర్ కేశవులు, నియోజకవర్గ కన్వీనర్ దుర్గేశ్, నాయకులు రామానంద్, వీరప్ప, నరసింహా, భీమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**మహ్మదాబాద్‌లో..**

మహ్మదాబాద్, ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు, కేశవులు, గోపాల్, మాజీ ఎంపీపీ శాంతిరంగ, రాములు, కేఎం నారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, అనంతయ్య పాల్గొన్నారు.

**ఆదర్శంగా తీసుకోవాలి..**

మక్తల్, ఏప్రిల్ 11 : మహిళలకు అక్షరజ్ఞానాన్ని అందించిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైపాల్‌రెడ్డి, సీనియర్ నేత శ్రీనివాస్ గుప్తా అన్నారు. మక్తల్‌లో పట్టణ అధ్యక్షుడు చిన్న హన్మంతు ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్, హనుమంతు, మొగులప్ప, రాములు, అన్వర్ హుస్సేన్, మన్నన్, రామలింగం, రవికుమార్, అశోక్‌యాదవ్, సాగర్, నర్సింహులు, అమ్రేశ్, సాధిక్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జ్యోతిబాపూలేకు ఘన నివాళి..**

నారాయణపేట టౌన్/నారాయణపేటరూరల్/ధన్వాడ, ఏప్రిల్ 11 : అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జ్యోతిబాపూలే సాధించిన ఘనత దేశానికి మార్గదర్శకమైనదన్నారు. ఆయన చేసిన సేవలను అధికారులు, సామాజిక వేత్తలు నేటి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. అంతకుముందు జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పేట మండల పరిధిలోని జాజాపూర్‌లోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ధన్వాడ మండల కేంద్రంలో జ్యోతిబా పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్‌వో రషీద్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి, నాయకులు బాల్‌రాజు, సాయిరాం, హన్మంతు, ప్రవీణ్, వినోద్, కాశీనాథ్, జీహెచ్ఎం భారతి, ఉపాధ్యాయులు మధుసూదన్, భానుప్రకాశ్, లక్ష్మణ్, మాధవరెడ్డి, రాంచంద్రయ్య, గోవర్ధన్‌గౌడ్, ఉమేశ్ కుమార్, నర్సింహులు నాయుడు, శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్, రహమాన్ ఖాన్, రాఘవేందర్‌రెడ్డి, ఇర్ఫాన్, బాలరాజ్ పాల్గొన్నారు.

**ఆశయాలు సాధించాలి..**

దేవరకద్ర, ఏప్రిల్ 11 : సమాజంలోని ప్రతిఒక్కరూ మహాత్మా జ్యోతిబాపూలే ఆశయ సాధనకు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాజు, ప్రదీప్, రాములు, గోపి, బాలరాజు, బాలు, ఎల్లస్వామి, రాము, శివరాజు, రవి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**భూత్పూర్‌లో..**

భూత్పూర్, ఏప్రిల్ 11 : పట్టణంలోని చౌరస్తాలో మహాత్మాజ్యోతిబాపూలే విగ్రహానికి పలువురు నాయకులు, వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ నర్సింహులు పూలమాల వేసి నివాళులర్పించారు. టీఎస్ యూటీఎఫ్ నాయకులు ఖాదరయ్య, గోపాల్‌నాయక్, యాదవ విద్యావంతుల వేదిక నాయకులు మల్లేశ్, వెంకటేశ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**మూసాపేటలో..**

మూసాపేట, ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అడ్డాకుల మండల కేంద్రంతోపాటు, ఆయా గ్రామాల్లో మూసాపేట మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో జ్యోతిబాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**దేవరకద్ర మండలంలో..**

దేవరకద్ర రూరల్, (కౌకుంట్ల) ఏప్రిల్ 11 : కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాలతోపాటు పలు గ్రామాల్లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఘనంగా నిర్వహించారు.

**జడ్చర్లలో..**

జడ్చర్ల, ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని శుక్రవారం జడ్చర్లలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ నర్సింగరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, జ్యోతికృష్ణారెడ్డి, శశికిరణ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యాదయ్య, ప్రణీల్, శ్రీశైలంయాదవ్, రేణుక, వీరేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**వృద్ధులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ..**

జడ్చర్ల టౌన్, ఏప్రిల్11 : మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా జడ్చర్లలో క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్‌బోర్డుకాలనీలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు.

**నవాబ్‌పేటలో..**

నవాబ్‌పేట, ఏప్రిల్ 11 : మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ హరలింగం, నాయకులు శాంతయ్య, నర్సింహా, రాజేశ్, సత్యం, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

**హన్వాడలో..**

హన్వాడ, ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, సీపీఎం మండల కార్యదర్శి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫూలే సేవలు మరువలేనివి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 : సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే అని ఎస్పీ జానకి అన్నారు. శుక్రవారం జోగుళాంబ జోన్ సెవెన్ డీఐజీ కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయంలో పూలే జయంతిని నిర్వహించారు. ఎస్పీ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జ్యోతిబాపూలే మహిళల విద్య, సామాజిక సమానత్వం కోసం ఎంతో పోరాడారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీ సుదర్శన్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ వెంకటేశ్, ఆర్ఐలు కృష్ణయ్య, రవి, నాగేశ్ పాల్గొన్నారు.

మహాత్మాజ్యోతిబా పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

జడ్చర్లలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్, ప్రజాసంఘాల నాయకులు

హన్వాడ మండలం పెద్దదర్పల్లిలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి

నారాయణపేట, ఏప్రిల్ 11 : తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో పీవోడబ్ల్యూ, ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మే 7 నుంచి 31 వరకు మిస్ వరల్డ్ అందాల పోటీలు జరుగనున్నాయని, ఈ పోటీలకు మొత్తం 120 దేశాల నుంచి మహిళా ప్రతినిధులు పాల్గొంటున్నారని, ఇది ఏమాత్రం గర్వించదగిన విషయం కాదన్నారు. ఈ పోటీలకు ప్రభుత్వం వందల కో ట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని, ప్రజలకు ఏమాత్రం అవసరంలేని పోటీలను నిర్వహించడం సరికాదన్నారు.

## చెరువులోకి దూసుకెళ్లిన ఆటో

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 11 : మండలంలోని రాచాలకు చెందిన ఆటోడ్రైవర్ ఆంజనేయులు తన ఆటోలో మరో నలుగురితో కలిసి రాచాల నుంచి జాతీయ రహదారి వైపు పొన్నకల్‌కు వస్తున్నారు. మార్గమధ్యంలో పొన్నకల్ చెరువు కట్టవద్దకు రాగానే అకస్మాత్తుగా మేకలు అడ్డురాగా, వాటిని తప్పించబోయి ఆటో చెరువులోకి దూసుకెళ్లినట్లు తెలిపారు. కొందరు కిందపడగా, ఆటోతోపాటు మరికొందరు చెరువులో పడిపోయారు. ఆటోడ్రైవర్ అంజనేయులు, వెంకటేశ్వరమ్మ, నర్సింహులు, రవిశంకర్, కురుమూర్తికి గాయాలయ్యాయి. స్థానికులు అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించారు. అటు వైపు వచ్చిన కలెక్టర్ విజయేందిర బోయి చెరువులోకి దూసుకెళ్లి మునిగిపోయిన ఆటోను పరిశీలించి, క్షతగాత్రుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాచాల, నందిపేట, పొన్నకల్ గ్రామస్తులు పలుమార్లు చెరువు కట్టపై రక్షణ గోడను ఏర్పాటు చేయాలని కోరినా ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని గ్రామస్తులు వాపోతున్నారు.

## రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 : మూసాపేట మండలం పోల్కంపల్లికి చెందిన కె.ప్రవీణ్‌కుమార్(22) జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో శుక్రవారం ఎక్స్‌ప్రెస్ రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే ఎస్సై సయ్యద్ అక్బర్‌పాష తెలిపారు. గమనించిన రైల్వే అధికారులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ దవాఖానకు తరలించి, మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన

నవాబ్‌పేట, ఏప్రిల్ 11 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం పోలీసులు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సురేశ్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత విషయాలు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన విషయాలు అడిగితే వివరాలు ఇవ్వొద్దని సూచించారు.

# ఇసుక రీచ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

రాచాలలో ఇసుక రీచ్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 11 : అడ్డాకుల మండలంలోని రాచాలలో శుక్రవారం అదనపు కలెక్టర్ మోహన్ రావు ఇసుక రీచ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే లబ్ధిదారులకు ఇసుకను సకాలంలో ఉచితంగా ఇసుక వాహనం ద్వారా అందించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు తాసీల్దార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సమన్వయంతో ఇసుక సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వాగు నుంచి ఇసుక తీసుకురావడానికి దారులు, ఇతర సమస్యలపై ఆయన స్థానిక అధికారులతో ఆరా తీశారు. ఆయన వెంట జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకుడు సంజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## హక్కులు, విధులు ఎంతో ముఖ్యం

హన్వాడ, ఏప్రిల్ 11 : రాజ్యాంగంలోని చట్టాల ప్రకారం హక్కులు ఎంత ముఖ్యమో విధులు సైతం అంతే ముఖ్యమని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఇందిర అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లెమోనికాలనీ వద్ద గల మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ముందుగా మహాత్మా జ్యోతిబా పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిష్టా నాయక్, ఎంపీడీవో యశోదరమ్మ, ప్రిన్సిపాల్ స్రవంతి రెడ్డి, పారాలీగల్ వలంటీర్ యాదయ్య పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

మక్తల్, ఏప్రిల్ 11 : విద్యార్థులకు ప